సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

దళిత పోలీసు అధికారులపై వివక్ష తగదు

- డబ్బులు తీసుకున్నట్టు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా
- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

రాంనగర్, సెప్టెంబర్ 6 : దళిత పోలీసు అధికారులపై కరీంనగర్ సీపీ వివక్ష చూపడం తగదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో నలుగురు దళిత సీఐల పోస్టింగ్ కోసం మాత్రమే తాను మాట్లాడానని, వారి వద్ద నుంచి ఒక్క చిల్లిగవ్వ తీసుకున్నట్లు నిరూపించినా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ఐజీ ఇచ్చిన ఆర్డర్‌ను సీపీ తిరస్కరించిన విషయం గురించి మాత్రమే తాను మాట్లాడానని గుర్తు చేశారు. తాను కమిషనర్‌పై ఎలాంటి ఆరోపణలూ చేయలేదని, కేవలం దళితుల అభ్యున్నతి కోసం మాత్రమే మాట్లాడానని వివరించారు. అలాగే, నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం అత్యధికంగా నిధులు తీసుకువస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగానే శంకరపట్నంలోని కల్వల ప్రాజెక్ట్‌కు రూ.74 కోట్ల కోసం సీఎంకు విన్నవించామని, అవి వస్తాయని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ నుంచి గ్రామాల రోడ్లకు రూ.50 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్ల కోసం రూ.250 కోట్లు తీసుకువచ్చినట్లు వివరించారు. ఇటీవల కురిసిన వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకున్నామని, మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి నియోజకవర్గంలో పర్యటించానని వివరించారు. వరదల్లో మత్స్యకారుడు గల్లంతు కావడంతో అధికారులతో కలిసి గాలింపు చర్యలు చేపట్టామని, ఏడు గంటల తరువాత మృతదేహం లభించిందని, అతడి కుటుంబాన్ని తాను పరామర్శించి ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షల పరిహారం సైతం అందజేసినట్లు తెలిపారు.

మట్టి వినాయకులనే పూజించాలి

కొత్తపల్లి, సెప్టెంబర్ 6 : ఇంటింటా మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుదామని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ వాజ్‌పాయ్ పిలుపునిచ్చారు. శుక్రవారం యువ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన మట్టి గణపతులను పూజిద్దాం-పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో ప్రజలను చైతన్య పరిచేందుకు రూపొందించిన పోస్టర్‌ను కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యువ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి సాయిరాం, కార్యదర్శి సజ్జన కమలాకర్, సంయుక్త కార్యదర్శి సాయి చందు, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

కరీంనగర్ రూరల్, సెప్టెంబర్ 6: దుర్శేడ్ అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో మహేశ్‌కుమార్ హాజరై, మాట్లాడారు. ప్రభుత్వం తల్లీబిడ్డల సంపూర్ణ ఆరోగ్యపరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. మహిళలు గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ వైద్యురాలు శోభారాణి, అంగన్‌వాడీ టీచర్లు పద్మశ్రీ, రాజేశ్వరి, హెచ్ఎం జానకీదేవి, సీఏ వాణి, రాజమణి ఉన్నారు. అలాగే ఫకీర్‌పేట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.
యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.
వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony Near Kamineni Hospital, LB Nagar Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to hrsribalajiads@gmail.com

PLOT FOR SALE
★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217
★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

ITI ADMISSIONS
★Courses: Electrician, Diesel Mechanic, Sadhu Venkatreddy I.T.I, Yellareddypeta, Sircilla. Cell: 9848184026, 8341770025.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
FOR SALE
EDUCATION
TO-LET
HEALTH CARE
REAL ESTATE
AUTO MOBILES
BUSINESS OFFER
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
"పేరు మార్చిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 191, 9182 777 189

ఇంటింటికీ మట్టి గణపతులు

- ప్రతిమలను పంపిణీ చేసిన విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు
- పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపు

మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి, సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్

కమాన్‌చౌరస్తా/ కొత్తపల్లి/హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 6 : జిల్లా వ్యాప్తంగా మట్టి గణనాథుల ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని విరివిగా చేపట్టారు. పలు స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు, ప్రజాప్రతినిధులు, ఇతర నాయకులు ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ అందజేశారు. ఇందులో భాగంగా.. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాల వద్ద దాదాపు 300 మట్టి గణపతులను పంపిణీ చేశారు. అనంతరం కొత్తపల్లి క్యాంపస్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ క్రమంలో విద్యార్థులు ఆటాపాటలు అలరించాయి. అలాగే, అశోక్‌నగర్ చౌరస్తా వద్ద నారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. మంకమ్మతోట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 200 మట్టి వినాయకులు పంపిణీ చేశారు. సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ భవన్‌లో 1000 మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ఫౌండేషన్ బాధ్యులు సంతోష్, టీఎన్జీవోస్ బాధ్యులు పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పసుపు, పిండి, రేగడి మట్టితో గణపయ్య విగ్రహాలను తయారు చేశారు. మట్టి గణపతులనే పూజించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి సూచించారు. విద్యార్థులకు ముందస్తు వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు అధ్యాపకుల ప్రోత్సాహంతో మట్టి గణపతులను తయారీ చేసి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఆనందం, శోభారాణి, ఉపాధ్యాయులు వాసంతి, శివకుమార్, రాజేంద్రప్రసాద్, గంగాచారి, హరికృష్ణ శర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామడుగు ఎస్ఐగా శేఖర్ బాధ్యతలు

ఎస్సై శేఖర్

రామడుగు, సెప్టెంబర్ 6 : రామడుగు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా వీ శేఖర్ శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తించిన శేఖర్ రామడుగుకు బదిలీ అయ్యారు. రామడుగు ఎస్సైగా విధులు నిర్వర్తించిన ఎం సురేందర్ జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు. బాధ్యతలు తీసుకున్న శేఖర్‌కు మండలంలోని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

వరదకాల్వలో మృతదేహం లభ్యం

గంగాధర, సెప్టెంబర్ 6 : మండలంలోని ర్యాలపల్లి వద్ద వరదకాల్వలో మృతదేహం లభ్యమైంది. శుక్రవారం స్థానికులు పొలాల వద్దకు వెళ్తుండగా కాల్వలో శవాన్ని చూసి పోలీసులు సమాచారమందించారు. సంఘన స్థలానికి చేరుకున్న పోలీసులు కాల్వ నుంచి శవాన్ని బయటకు తీయించారు. మృతుడి జేబులో ఉన్న ఆధార్ కార్డు ప్రకారం.. మల్యాల మండల కేంద్రానికి చెందిన బొట్ల శ్రీధర్‌గా గుర్తించినట్లు ఏఎస్సై రమణారెడ్డి తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

సద్వినియోగం చేసుకోవాలి

సైదాపూర్, సెప్టెంబర్6: అంగన్‌వాడీ కేంద్రం ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీవో బషీరొద్దీన్ సూచించారు. దుద్దనపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్ నిర్మల, తదితరులు ఉన్నారు. అలాగే మండల కేంద్రంలోని వెన్కేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాస కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడ గ్రామ ప్రత్యేకాధికారి డాక్టర్ విజేందర్‌రావు, అంగన్‌వాడీ టీచర్ మంజుల, తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణంపై అధికారుల విచారణ

రామడుగు, సెప్టెంబర్ 6 : రామడుగు మండలం గోపాల్‌రావుపేటలో హనుమాన్ ఆలయ పునర్నిర్మాణంపై కొన్ని నెలలుగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనగా, శుక్రవారం పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు మరోసారి విచారణ చేపట్టారు. ఎంపీవో శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ సభను ఏర్పాటు చేసి, విచారణ చేపట్టారు. దీనిలో భాగంగా పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో ఎంపీవో మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కావాలని కోరుకునేవారు చేతులెత్తాలని కోరారు. దీంతో సభకు హాజరైన గ్రామ ప్రజలంతా ఒక్కసారిగా జై శ్రీరామ్ అని బిగ్గరగా అరుస్తూ చేతులెత్తడం జరిగింది. అనంతరం అనుమతిని నిరాకరిస్తున్న వారు చేతులెత్తాలనగా కేవలం కర్ర సత్యప్రసన్న మాత్రమే చేతులెత్తడంతో గ్రామ సభను ముగించారు. కాగా నాలుగు రోజుల్లో నివేదికను వెళ్లడిస్తామని ఎంపీవో శ్రవణ్‌కుమార్ తెలిపారు. గ్రామసభలో సీఐ ప్రకాశ్‌గౌడ్, రామడుగు, చొప్పదండి మండలాల ఎస్సైలు అనూష, శేఖర్ పాల్గొన్నారు.

శివాలయం నూతన కమిటీ

వీణవంక, సెప్టెంబర్ 6: వల్భాపూర్ గ్రామ శివాలయ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సదాశివరెడ్డి, సలహాదారులుగా రాజగోపాల్, నామిని విజేందర్, దేవేందర్, శ్రీనివాస్, అధ్యక్షుడిగా పల్లెబోయిన రాజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కాటేపల్లి బాబు, బావు రాకేశ్, ప్రధాన కార్యదర్శులుగా నలుబాల మధుకర్, వీరబోయిన సతీశ్, బొంకూరి రవితో పాటు పలువురు సభ్యులుగా ఎన్నికయ్యారు.

సదస్సు విజయవంతం చేయాలి

జమ్మికుంట, సెప్టెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని పద్మనగర్ ఇందిరా గార్డెన్‌లో ఈ నెల 10 నిర్వహించతలపెట్టిన ఎస్సీ ఉప కులాల వర్గీకరణ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాచపల్లి సాగర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన జమ్మికుంటలో సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఇక్కడ నాయకులు సాంబయ్య, వంశీ, నరేశ్, వేణు, సతీశ్, అరుణ్, రవీందర్, యుగంధర్ ఉన్నారు.

మట్టి వినాయకులతో ర్యాలీ

సైదాపూర్: వెన్నంపల్లిలో జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మట్టి వినాయకుల వాడకంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దామని నినదించారు. హెచ్ఎం ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

గంగాధర, సెప్టెంబర్ 6 : మండలంలోని ఆచంపల్లి, హిమ్మత్‌నగర్ అంనగ్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత, చిల్డ్రన్, మహిళా హెల్ప్‌లైన్‌పై మహిళలకు వివరించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, ఏఎస్‌వో చిన్నయ్య, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలు

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం పద్మజ

రామడుగు, సెప్టెంబర్ 6 : రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉమ్మడి జిల్లాస్థాయి అండర్ 15 బాలుర హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలను కాంప్లెక్స్ హెచ్ఎంలు పద్మజ, రత్నాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఎంపిక పోటీల్లో గోపాల్‌రావుపేట, కోహెడ, సిరిసిల్ల, కరీంనగర్, కోరుట్ల, జగిత్యాల, వెలిచాల, కొత్తపల్లి, గంగాధర, పెద్దపల్లి, జమ్మికుంట, హుస్నాబాద్, కాటారం నుంచి దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ఉమ్మడి కరీంనగర్ జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వేంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బసరవేణి లక్ష్మణ్ తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఈ నెల 14 నుంచి 15 వరకు వరంగల్ జిల్లా హనుమకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు రూపారాణి, అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రభాకర్, కాటారం కోచ్ మూల వెంకటేశ్, సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ప్రేమ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు భాను, అమర్, సాయి, శివాజి, శ్రీకాంత్, కవిత, కనకలక్ష్మి, రాకేశ్, శిరీష ఉన్నారు.

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 6 : జిల్లా కేంద్రంలోని ఎస్సారార్ ఆర్ట్స్, సైన్స్ కళాశాల(అటానమస్)లో ఖాళీగా ఉన్న అతిథి అధ్యాపకుల పోస్టుల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వై సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఆంగ్లం-4, తెలుగు-2, ఎకనమిక్స్-2, పొలిటికల్ సైన్స్-1, బీబీఏ-1, బిజినెస్ ఎనలిటిక్స్- 1, బీకామ్ ఫైనాన్స్-1, ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్-1, మైక్రోబయాలజి-2, ఫుడ్ సైన్స్ అండ్ క్వాలిటి కంట్రోల్-1, స్టాటిస్టిక్స్-1, కంప్యూటరు సైన్స్ అండ్ అప్లికేషన్స్-1, బీసీఏ-1 ఖాళీలు ఉన్నాయని తెలిపారు.

మహిళా డిగ్రీ కళాశాలలో..

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల(అటానమస్)లో అతిథి అధ్యాపకుల పోస్టుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డీ వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో బాటనీలో 3, కెమిస్ట్రీలో 1, కామర్స్‌లో 1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్‌లో 2, ఇంగ్లిష్‌లో 4, హిస్టరీలో 1, ఫిజిక్స్‌లో 4, పొలిటికల్ సైన్స్ 1, తెలుగులో 4, జువాలజీ 4 ఖాళీలు ఉన్నాయని చెప్పారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో కనీసం 55 శాతం మార్కులుండి, నెట్, సెట్, పీహెచ్‌డీ, టీచింగ్‌లో అనుభవం ఉన్న వారికి వెయిటేజ్ ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 9న సాయంత్రం 5 గంటలలోపు కళాశాలలో బయోడేటాతో పాటు తమ సర్టిఫికెట్ జిరాక్స్ సెట్ ఇవ్వాలని సూచించారు. సెప్టెంబర్ 10న ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు.

వంతెనకు తాత్కాలిక మరమ్మతులు

గంగాధర, సెప్టెంబర్ 6 : భారీ వర్షాలకు మండలంలోని లక్ష్మీదేవిపల్లి వద్ద బ్రిడ్జి దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కాగా, స్థానికులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. వెంటనే ఆయన బ్రిడ్జికి తాత్కాలిక మరమతులు చేసి, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం టిప్పర్ల ద్వారా మొరం పోయించి బ్రిడ్జి వద్ద మరమ్మతులు చేయించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి మరమ్మతులు

గంగాధర మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుంది. శుక్రవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు భవనానికి మరమ్మతులు చేయడానికి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితాశ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ ఏఈ రమేశ్ భవనాన్ని పరిశీలించారు.

వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

జమ్మికుంట, సెప్టెంబర్ 6: ప్రజలు వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ సూచించారు. శుక్రవారం ఆయన జమ్మికుంట మున్సిపల్‌లోని పలు కాలనీల్లో పర్యటించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో ఆయన గంబూషియా చేపలను విడుదల ఇక్కడ మేనేజర్ రాజిరెడ్డి, హెచ్ఏ మహేశ్, ఎస్ఐ సదానందం, సిబ్బంది ఉన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తీరని లోటు

సైదాపూర్, సెప్టెంబర్6: తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి తీరనిలోటని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జిట్టా మృతి బాధాకరమన్నారు. ఆయన మృతిపై సంతాపం వ్యక్తం చేశారు.

జాతీయ స్థాయి హాకీ టోర్నమెంట్‌కు ఎంపిక

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 6: పంజాబ్‌లో త్వరలో జరిగే 14వ భారత జూనియర్ హాకీ బాలుర జాతీయ స్థాయి చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌కు తెలంగాణ జట్టు తరపున హుజూరాబాద్‌కు చెందిన తలకొక్కుల చిరంజీవి-చంద్రకళ దంపతుల కుమారుడు మహేశ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మహేశ్‌ను కరీంనగర్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు సర్దార్ రవీందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి సురేందర్‌సింగ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, హుజూరాబాద్ హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఉమామహేశ్, కోచ్ శ్రీనివాస్, సీనియర్ హాకీ క్రీడాకారులు అభినందించారు.

'ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలి'

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 6 : వ్యవసాయ రంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ పెట్టుబడులను పెంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మిల్కూరివాసుదేవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డిజిటిలైజేషన్ పేరుతో కేంద్ర ప్రభుత్వం వ్యవసాయం రంగాన్ని కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టాలని కుట్రలు చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయం వ్యతిరేక విధానాల మీద ఉద్యమించాలని అయన పార్టీ శ్రేణులకు రైతాంగానికి పిలుపు నిచ్చారు. రైతులకు హాని కలిగించే రైతు వ్యతిరేక విధానాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.

వరద బాధితులకు సాయం

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 6: పట్టణంలోని హ్యూమానిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు ఖమ్మం వరద బాధితులకు నిత్యావసరాలు అందజేశారు. స్వయంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పలు వార్డుల్లో 45 కుటుంబాలకు నిత్యావసరాలు అందజేశారు. ట్రస్టు సభ్యులు జీ నవీన్, కవిత, బాపయ్య, సరళ, గోపి, హేమంత్, సుధీర్ ఉన్నారు.

క్రీడాదుస్తుల పంపిణీ

కొత్తపల్లి, సెప్టెంబర్ 6 : కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్‌ల్లో ఈ నెల 9 నుంచి 11 వరకు నిర్వహించే మండల స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య(ఎస్జీఎఫ్) పోటీల్లో పాల్గొనే జడ్పీహెచ్ఎస్ ఎలగందుల క్రీడాకారులకు మాజీ సర్పంచ్ నిమ్మల అంజయ్య, బైరి వంశీ 40 జతల క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు. సానుకూలంగా స్పందించి దుస్తులు అందించిన నిమ్మల అంజయ్య, వంశీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ ఆనందం, వ్యాయామ ఉపాధ్యాయుడు గిన్నె లక్ష్మణ్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

డిజిటల్ తరగతులపై అవగాహన

రామడుగు, సెప్టెంబర్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులపై మండలంలోని గోపాల్‌రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఐఎఫ్ ప్యానల్‌బోర్డు జిల్లా ఇన్‌చార్జి శ్రీలత ఏ విధంగా విద్యాబోధన చేయాలో అవగాహన కల్పించారు. కాగా, అక్టోబర్ 30 వరకు ప్రస్తుతం సిలబస్‌ను అనుసరించి పాఠ్యాంశాలు ఉంటాయన్నారు. ఇక్కడ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఉన్నారు.

డివిజన్లల్లో మట్టి గణపతుల పంపిణీ

కార్పొరేషన్, సెప్టెంబర్ 6 : నగరంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం డివిజన్ల వారీగా అందజేశారు. నగరంలోని 60 డివిజన్లకు మట్టి గణపతులను అందజేశారు. వాటిని ఆయా డివిజన్ల కార్పొరేటర్ల ఆధ్వర్యంలో డివిజన్లల్లోనిప్రజలకు కార్పొరేటర్లు పంపిణీ చేశారు.

ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన

గంగాధర, సెప్టెంబర్ 6 : గర్శకుర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ప్లాస్టిక్ వినియోగం, మట్టి గణపతులను ప్రతిష్టించి పూజించడంపై శుక్రవారం స్థానిక సరస్వతి పాఠశాల విద్యార్థులు గ్రామంలో అవగాహన ర్యాలీని తీశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మిట్టపెల్లి రాజశేఖర్, శ్రీనివాస్, అనిల్, రమేశ్, మల్లికార్జున్ ఉన్నారు.

కార్యవర్గం ఎన్నిక

సైదాపూర్, సెప్టెంబర్ 6 : మండల కేంద్రంలో రజక సంఘం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా సమ్మయ్య, ఉపాధ్యక్షుడిగా రామ్మూర్తి, కోశాధికారిగా వెంకటేశ్, కార్యదర్శిగా చిన్న వెంకటేశ్, గౌరవాధ్యక్షుడిగా జీ సమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ పెద్దలు రాజకొమురయ్య, రాంచంద్రం, రాజయ్య, సంతోశ్, నర్సయ్య, శంకర్ ఉన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

తిమ్మాపూర్ రూరల్, సెప్